క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 16న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూశాయంపేట, మడికొండ టెక్స్‌టైల్ పార్కు, టేకులగూడెం పరిధిలో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు, బాలసముద్రం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ కోత విధించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ

హన్మకొండ కల్చరల్: జిల్లా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం హనుమకొండలోని వేయిస్తంభాల దేవాలయం వెనుక ఉన్న బ్రాహ్మణ భవనంలో మట్టి గణపతుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బ్రాహ్మణసేవా సమితి గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రేపు యువజన సమ్మేళనం

నయీంనగర్: శ్రీసత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 17న హనుమకొండ అంబేడ్కర్ భవన్‌లో యువజన సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కైలాస్, చంద్రమౌళి, జగన్మోహన్ పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోక పఠన పోటీలు



వరంగల్: ఈనెల 17న ఉదయం ములుగు రోడ్డులోని సప్తధామంలో భగవద్గీత శ్లోక పఠన పోటీలు నిర్వహించనున్నట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. ఈమేరకు పోటీలకు సంబంధించిన పోస్టర్లను సప్తధామంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు బండారు సాయినారాయణ మాట్లాడుతూ వివరాలకు 98484 23133 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ట్రస్టీలు సోమ రామయ్య, లాయక్ అహ్మద్, వెంకటేశ్వరరావు, రవీందర్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్




కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీణ, వెంకటరెడ్డి, సురేఖ, రాములు, దేవేందర్, రత్నాకర్, నారాయణ, రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజయ్య, సుజాత, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సామూహిక సీమంతం



కాజీపేట: అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్‌లో ఐసీడీఎస్‌లో సిబ్బంది ఆధ్వర్యంలో గర్భిణులకు శుక్రవారం సామూహిక సీమంతం నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాల ఆహార పదార్థాలను పంపిణీ చేశారు.

స్కూల్‌కు సౌండ్‌సిస్టం బహూకరణ



కరీమాబాద్: కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.ఉపాకర్‌రెడ్డి శుక్రవారం సౌండ్‌సిస్టం బహూకరించారు. కరీమాబాద్ పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన.. పాఠశాలపై ఉన్న అభిమానంతో రూ.15 వేల విలువగల సౌండ్ సిస్టంను హెచ్ఎం దుర్గం రవి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఇనాయత్ అక్తర్‌కు అందజేశారు.

కూలీ కుటుంబానికి భరోసా



హన్మకొండ: మున్సిపల్ కార్పొరేషన్‌లో దినసరి కూలీగా పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎర్ర రాజు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ చేయూతనందించారు. హనుమకొండ లష్కర్ సింగారంలోని ఎర్ర రాజు ఇంటికి వెళ్లి బాధితులను శుక్రవారం పరామర్శించారు. మృతుడి ముగ్గురు కుమార్తెల చదువు బాధ్యతలు చూసుకుంటానని భరోసా ఇచ్చారు. రాజు భార్య లలితకు మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళి

భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నగరవ్యాప్తంగా ఇంజనీర్స్ డేను శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవభారత నిర్మాణానికి సేవలు అందించిన గొప్ప ఇంజనీర్ అని ఆయన సేవలను కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వీసీ రమేష్, తదితరులు



నిట్‌లో ఇంజనీర్స్ డే వేడుకలు



హనుమకొండ హనుమాన్‌నగర్ -1లో..



మాట్లాడుతున్న కాజీపేట డీజిల్ షెడ్ సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్



ఇంజనీర్ నాగేంద్రనాథ్‌ను సత్కరిస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు

మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న సుజాత స్కూల్ విద్యార్థులు



ర్యాలీ నిర్వహిస్తున్న ఏకశిల విద్యార్థులు

హసన్‌పర్తి: మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట రాంబాబు మాట్లాడుతూ 21ఏళ్లుగా విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి విగ్రహాలనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం

హన్మకొండ చౌరస్తా: మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుతామంటూ రెడ్డికాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లను పట్టుకుని రెడ్డికాలనీలోని పలు విధుల్లో తిరుగుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణానికి హానీ జరగకుండా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, స్వామి, పవన్, హరినాథ్ పాల్గొన్నారు.

ప్రజల భద్రతకే అధిక ప్రాధాన్యం



పాత ఇంటి కూల్చివేతను పరిశీలిస్తున్న సీఐ

ఖిలా వరంగల్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భద్రతకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌గౌడ్ తెలిపారు. వరంగల్ శంభునిపేటలోని ఇమాంపూర్‌లోని ఓ పాత ఇంటిని ఆకతాయిలు అడ్డాగా చేసుకుని గంజాయి సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి ఆ పెంకుటిల్లును బల్దియా ఆధ్వర్యంలో ఇంటి యజమాని పర్యవేక్షణలో పోలీసులు శుక్రవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆకతాయిలు తిష్టవేసిన పాత ఇల్లును కూల్చివేసినట్లు తెలిపారు. దూపకుంట రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశాలపై ఇప్పటికే పోలీసుల గస్తీ పెంచినట్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు ప్రజలు పోలీసులను సంప్రదించాలని సూచించారు.

'గార్డియన్'లో ఉచిత ఆపరేషన్



కృతజ్ఞతలు తెలుపుతున్న రవి కుటుంబ సభ్యులు

ఎంజీఎం: గార్డియన్ ఆస్పత్రిలో ఓ నిరుపేద కుటుంబానికి ఉచితంగా ఆపరేషన్ చేశారు. సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాయరపు రవికి రూ.1.50 లక్షల విలువగల శస్త్రచికిత్సను ఉచితంగా నిర్వహించినట్లు డాక్టర్ కాశీప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కాశీప్రసాద్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సోషల్ మీడియాపై జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై విద్యాసాగర్

నయీంనగర్: సోషల్ మీడియా పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఎస్సై విద్యాసాగర్ సూచించారు. సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై షీ టీం ఆధ్వర్యంలో కేయూసీ రోడ్డులోని ఏకశిల హైస్కూల్‌లో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వివరించారు. కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, షీ టీం హెడ్ కానిస్టేబుల్ బిక్ష నాయక్, కానిస్టేబుల్ సూర్య నాయక్, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆవిర్భావం



హన్మకొండ చౌరస్తా: 40వ జాతీయ మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని హనుమకొండలోని డీసీసీ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సరళ.. కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను చులకనగా చూస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లలిత, లక్ష్మి, జ్యోతి, సుకన్య, సుజాత, ఎలీషా, కోమల, రజిత, మున్నీ, సువర్ణ, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

హన్మకొండ: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ వడ్డెపల్లిలోని ఒయాసిస్ అనాథ ఆశ్రమంలో శుక్రవారం మహా అన్నదానం, మహా పడిపూజ కార్యక్రమం జరిగాయి. మహాపడిపూజను వాగ్దేవి సరస్వతి ఆలయ ప్రధాన అర్చకుడు శరత్ శర్మ జరిపించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ బాధ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులకు సన్మానం

విద్యారణ్యపురి: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డులు పొందిన అధ్యాపకులకు హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కళాశాల బెస్ట్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రాజారెడ్డి, ఉత్తమ ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా డాక్టర్ బీ.రమేష్, ఉత్తమ అధ్యాపకులు డాక్టర్ కే.లింగారెడ్డి, డాక్టర్ ఎం.రాంబాబును అభినందించారు. అలాగే, ఇటీవల డాక్టరేట్‌లు అందుకున్న కేడీసీ అధ్యాపకులు డాక్టర్ కే.సునీత, డాక్టర్ సోమనర్సయ్య, డాక్టర్ పీ.శంకరయ్య, డాక్టర్ రాజశ్రీని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ వెంకన్న, జాయింట్ సెక్రటరీ డాక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఉత్తమ ఉపాధ్యాయుడు చక్రపాణికి అభినందన

ఖిలా వరంగల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కొత్త గట్టు చక్రపాణి అందుకున్నారు. ఈక్రమంలో పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆయనను శుక్రవారం పలువురు సన్మానించారు.

రాజ్యాధికారం కోసం రణం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

హన్మకొండ: ముదిరాజ్‌లందరు ఏకమై రాజ్యాధికారం కోసం రణం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ అఫీషియల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని మెపా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు, సాధించాల్సిన హక్కులు, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా తమ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ మాట్లాడుతూ ప్రజలను విద్యావంతులు ఎప్పుడు మేల్కొలుపుతారో అప్పుడే ఆ జాతి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. సమావేశంలో మెపా రాష్ట్ర నాయకులు పెండెం మధుసూదన్, గుండ్ర చంద్రశేఖర్, రేగుల మొగిలి, డాక్టర్ అల్లం వేణుమాధవ్, బయ్య అశోక్, సత్తయ్య, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, కొత్తగట్టు కృష్ణ, పోతిరెడ్డి సత్తయ్య, పెండ్యాల కృష్ణ, పిట్టల రాజు, రమేష్, అభినాష్, సదానందం, సురేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఎస్సీ వర్గీకరణను విస్మరించడం సరికాదు

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించక పోవడమంటే సామాజిక న్యాయాన్ని పాటించక పోవడమేనని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకుడు వేల్పుల వీరన్న అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద చేపట్టిన దీక్షలు శుక్రవారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను వేల్పుల సూరన్న ప్రారంభించి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన మాటకు బీజేపీ కట్టుబడి ఉండాలని, బిల్లు పెట్టి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, హనుమకొండ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ, నాయకులు బొడ్డు శాంతి సాగర్, చేతళ్ల శివ, నమిండ్ల సూర్యం, రాజారపు కిరణ్, సదిరం రాజు, చిలుక రాజు, మంద వర్ధన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ మద్దతు

కాశిబుగ్గ: ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉందని ఇటీవల జరిగిన ఎస్సీ డిక్లరేషన్‌లో తమ పార్టీ పెద్దలు స్పష్టం చేశారని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ గుర్తుచేశారు. కాశిబుగ్గ జంక్షన్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద రాజు, ఈర్ల కుమార్, సందెల లాజర్, దేవేందర్, యాదగిరి, వినయ్‌కుమార్, కృష్ణవేణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం చేస్తాం..

హసన్‌పర్తి: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హసన్‌పర్తి తహసీల్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల దీక్ష శిబిరాన్ని నాయకులు శుక్రవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్, యూనియన్ ప్రతినిదులు కీరిట, స్వరూప, విజయ, ఉమ, స్వరూపరాణి, రాజేశ్వరి, ఉమ, అనిత తదితరులు పాల్గొన్నారు.

కేయూలో కొనసాగుతున్న జేఏసీ దీక్షలు

కేయూ క్యాంపస్: యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై కేసులు పెట్టి పోలీసులతో కొట్టించడం అమానుషమని కాకతీయ యూనివర్సిటీ ఎన్‌జీఓ ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి డిమాండ్ చేశారు. పలు విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేయూ దూరవిద్య కేంద్రం ఆవరణలో చేపట్టిన దీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. అంబాల కిరణ్, మాచర్ల రాంబాబు, ఆరెగంటి నాగరాజు, మట్టె కుమార్, విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, బాధ్యులు, కేయూ ఎన్‌జీఓ అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు సతీష్, ప్రభాకర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్‌షుకూర్, తదితరులు పాల్గొన్నారు.

కేయూలో 12వ రోజుకు చేరిన రిలే దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలో పరిపాలన భవనం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 12వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ కల్పన, డాక్టర్ యేసుదాసు, డాక్టర్ చంద్రశేఖర్, కిషన్, రమేష్ కూర్చున్నారు.

కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం



హన్మకొండ/ మడికొండ /రామన్నపేట / కాశిబుగ్గ: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్ క్లాక్ టవర్ నుంచి పరకాల అమరధామం వరకు చేపట్టిన బీజేపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బైక్ ర్యాలీకి మడికొండ చౌరస్తాలో బీజేపీ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, నేతలు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాకేష్‌రెడ్డి, ధర్మారెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు బన్న ప్రభాకర్, జలగం రంజిత్, దేవేందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ శుక్రవారం సాయంత్రం వరంగల్‌కు చేరుకోగా, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయం నుంచి ములుగు రోడ్డు వరకు నాయకులు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. పరకాల అమరధామం వరకు ద్విచక్ర వాహన ర్యాలీగా వెళ్తూ తెలంగాణ అమరులకు కిషన్‌రెడ్డి నివాళి అర్పించారు. హనుమకొండలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకుని స్తూపానికి పూలమాల వేసి అమరులకు కిషన్‌రెడ్డి ఘన నివాళి అర్పించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

హసన్‌పర్తి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండలం నాగారానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండపాక సుకన్య, మాజీ సర్పంచ్ రఘు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎల్లాపురంలో విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అరూరి రమేష్ హామీఇచ్చారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు.

'దాస్యం' కుటుంబానిది విడదీయరాని బంధం

కాజీపేట: కాజీపేట పట్టణ ప్రజలతో నాలుగు దశాబ్దాలుగా దాస్యం కుటుంబానికి విడదీయరాని బంధం ఏర్పడిందని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ అన్నారు. బీజేపీకి చెందిన పలువురు కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో శుక్రవారం చేరగా, వారికి కండువాలు కప్పి విజయ్‌భాస్కర్ ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను నిత్యం కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్, ఆర్టీఏ కమిటీ సభ్యుడు కాటపురం రాజు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు సుంచు కృష్ణ, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

హసన్‌పర్తి: మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్ అన్నారు. హసన్‌పర్తి మండలం మడిపల్లి చెరువులో చేప పిల్లలను శుక్రవారం వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి మత్స్యకారుడికి సొసైటీలో సభ్యత్వం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంద్రయ్య, ఉపసర్పంచ్ రంజిత్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ నంది అవార్డుకు జయరాజ్ ఎంపిక

మడికొండ: మడికొండ పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్.. కాకతీయ నంది అవార్డుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో పాటు అనేక సార్లు రక్తదానం చేసినందుకు, అలాగే, పేదలకు తరుచూగా నిత్యావసర సరుకులు అందజేస్తున్నందుకు తనను ఎంపిక చేశారని జయరాజ్ వివరించారు. ఈనెల 17న వరంగల్‌లో జరగనున్న కార్యక్రమంలో అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు.

తూర్పు టికెట్ కేటాయించండి

వరంగల్: వరంగల్ తూర్పు నుంచి ఎమ్మెల్యేగా బీజేపీ నుంచి పోటీ చేసేందుకు తన అభ్యర్థనను పరిశీలించాలని ప్రముఖ న్యాయవాది అల్లం నాగరాజు కోరారు. ఈమేరకు తెలంగాణ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక

హసన్‌పర్తి: స్థానిక విశ్వబ్రాహ్మణ ఆలయంలో శుక్రవారం సంఘం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం హసన్‌పర్తి మండల అధ్యక్షుడిగా పొన్నోజు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చెంగిలి సురేష్, ఉపాధ్యక్షులుగా చెంగిలి నరేష్, కొరోజి రాజేందర్, కోశాధికారిగా వెలిశోజు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా వెలిశోజు మొగిలి, బ్రహ్మానంద, చెంగిలి బ్రహ్మాచారి, వెలిశోజు రాజనర్సయ్య, రాంపల్లి శేఖర్, ముఖ్య సలహాదారులుగా సాంబయ్య, రవీంద్రచారి ఎన్నికయ్యారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మడికొండ: 46వ డివిజన్ ఎస్సీ బీసీ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయడమే కాకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. మునిగాల కరుణాకర్, గాండ్ల భిక్షపతి, కుమార్‌బాబు, కృష్ణమూర్తి, అబ్బసాయిలు, రాజు, దేవేందర్, మోహన్, అయిలయ్య, రవి, ప్రభాకర్, తిరుపతి, కార్తీక్, నర్సింగ్, స్వామి, మహేందర్, రమేష్ పాల్గొన్నారు.

స్తంభంపల్లిలో అధికారుల పర్యటన

మామునూరు: వరంగల్ 17వ డివిజన్ స్తంభంపల్లిలో నగర పాలక సంస్థ డీఈ సారంగపాణి, ఏఈ కృష్ణమూర్తితో కలిసి స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీలో జరుగుతున్న రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రధాన సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కత్తెరశాల దామోదర్, పోచన స్వామి, సందీప్ పాల్గొన్నారు.

రూ.4 వేల కోట్లతో అద్భుత ప్రగతి

ఖిలా వరంగల్: తూర్పు నియోజకవర్గంలో రూ.4 వేల కోట్ల వ్యయంతో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్లు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. వరంగల్ 37వ డివిజన్ తూర్పు కోటలో స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భోగి సురేష్, సంగరబోయిన ఉమేష్, వాసు, విజయ్, చందర్, రాంబాబు, రమాదేవి, కర్ణాకర్ పాల్గొన్నారు.

ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు క్లయింట్‌లకు, కోర్టు సిబ్బందికి జిల్లా ప్రజలందరికి
మా శుభాకాంక్షలు
అడ్వకేట్స్
T. చంద్రశేఖర్ | B. కళ్యాణ్ | R.నవీన్
V. సురేష్ | M. ఇందుమతి | P. రాజేష్
A. అనిత | T. శివ | A. సాయిశ్రీధర్‌రామ్ Nisccy
సెంసాని సునీల్
న్యాయవాది, న్యాయవాద పరిషత్ స్టేట్ జనరల్ సెక్రటరీ

ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ న్యాయమూర్తులకు, తోటి న్యాయవాద మిత్రులకు, కోర్టు సిబ్బందికి
ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
భూపతి శంకర్, B.A., L.L.B.,
అడ్వకేట్
ఇ.నెం. 3-4-309/3, న్యూరాయపుర, హన్మకొండ. సెల్: 9866613703

ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రొడ్డ అమృతరావు
B.Com, LL.B, న్యాయవాది
ట్రెజరర్ - బార్ అసోసియేషన్, వరంగల్.
సివిల్, క్రిమినల్ కేసులు మరియు నోటరి మరియు రిజిస్ట్రేషన్ చేయబడును
Cell: 9959714974
H.No.11-22-770, Thilak Road, B.N.Rao Colony, Kashibugga, WARANGAL-506 002.

ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు, ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
నల్లాన్ చక్రవర్తుల శేషాచార్యులు
B.A, LLB (Advocate)
E.C మెంబర్ - వరంగల్ డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్
Ex. Secretary - TNGO's Union
Cell: 9866565344

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 | 9505507575
9010299096 | 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)